క్లుప్తంగా

బైక్ మెకానిక్‌కు సాయం



పమిడిముక్కల: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని ఎస్‌ఐ కిషోర్‌కుమార్ తెలిపారు. వీరంకిలాకుకు చెందిన బైక్ మెకానిక్ రాము అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఉయ్యూరు టూ వీలర్ అసోసియేషన్ తరఫున రాముకు రూ.10 వేల నగదు, నిత్యావసరాలు వితరణ చేశారు. వీరంకిలాకులో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఐ కిషోర్‌కుమార్ చేతుల మీదగా రాముకు ఆర్థిక సహాయం అందజేశారు. టూ వీలర్ అసోసియేషన్‌ను ఎస్‌ఐ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎండీ అక్బర్‌బాషా, ఉయ్యూరు అధ్యక్షుడు జగన్నాథం, ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, కార్యదర్శి అబ్దుల్ ఇబ్రహీం పాల్గొన్నారు.

మరుగుజ్జుతనంపై అవగాహన



ఎలకుర్రు(పామర్రు): మండల పరిధిలోని ఎలకుర్రు గ్రామంలోని కాశీనాథుని దుర్గాంబ బుచ్చయ్య ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం వరల్డ్ డ్రాఫిజమ్ డే (ప్రపంచ మరుగుజ్జుల దినోత్సవం) ఘనంగా నిర్వహించారు. ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే దివ్యాంగుల పాఠశాలలోని చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ సురేష్ చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జన్యు పరమైన కారణం, హార్మోన్ల లోపాల వలన మరుగుజ్జు పిల్లలు పుట్టే అవకాశం ఉంటుందన్నారు. నవజాత శిశువు పుట్టిన వెంటనే ఈ విషయాన్ని వైద్యులు గుర్తించ గలిగితే హార్మోన్ల కారణంగా వచ్చే వాటిని సరిచేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీబీ ట్రస్టు నిర్వాహకులు కాశీనాథుని నాగేశ్వరరావు, ట్రస్టు పాఠశాల ప్రిన్సిపాల్ వసుంధర, దివ్యాంగులైన చిన్నారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కైకలూరు: నియోజకవర్గంలో అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐసీడీఎస్ కైకలూరు ప్రాజెక్టు సీడీపీవో బి.ఆనంద్ తెలిపారు. కైకలూరు మండలంలో సోమేశ్వరం (ఎస్సీ), పెద్ద కొట్టాడా (ఓపెన్ కేటగిరి(ఓసీ), కైకలూరు 14వ వార్డు (బీసీ–డీ), కలిదిండి మండలంలో కొండూరు-2 (బీసీ-డీ), ముదినేపల్లి మండలంలో ముదినేపల్లి-3 (ఓసీ), మండవల్లి మండలంలో మండవల్లి-1 (ఓసీ) పోస్టులకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు స్థానిక వివాహితురాలై ఉండి, వయసు 2023 జూలై 1వ తేదీ నాటికి 21 ఏళ్లు నిండి, 35 ఏళ్లలోపు ఉండాలన్నారు. అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. అభ్యర్థులు విద్యార్హత పదవ తరగతి టీసీ, కుల, నివాస ధ్రువపత్రాలు, ఆధార్, రేషన్, జెరాక్స్‌పై గెజిటెడ్ అధికారి సంతకం, పాస్‌పోర్టు కలర్ ఫొటోలతో రెండు సెట్లు నవంబర్ 1వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఐసీడీఎస్ కార్యాలయంలో అందించాలన్నారు.

బైక్ దగ్ధం

మోపిదేవికాలనీ(మోపిదేవి): మోపిదేవి కాలనీ వద్ద బుధవారం ద్విచక్రవాహనం దగ్ధమైంది. గుంటూరు జిల్లా తురకపాలెంకు చెందిన సిద్ధార్థ మోపిదేవి బంధువుల ఇంటికి వచ్చారు. జాతీయ రహదారిపై ఆగిఉన్న వాహనం ఇంజిన్ నుంచి పొగలు వ్యాపించడంతో సిద్ధార్థ దూరంగా వాహనం వదిలి వెళ్లాడు. వెనువెంటనే మంటలు వ్యాపించి వాహనం పూర్తిగా కాలిపోయింది. రోడ్డుపై వెళుతున్న వాహనదారులు భయాందోళనకు గురయ్యారు.

27న ప్రత్యేక బస్ సర్వీస్

అవనిగడ్డ: స్థానిక ఆర్టీసీ డిపో నుంచి అరుణాచలానికి శుక్రవారం ప్రత్యేక ఆర్టీసీ సర్వీస్‌ను నడుపుతామని డిపో మేనేజర్ హనుమంతరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు అవనిగడ్డ నుంచి బయలు దేరి రేపల్లె, భట్టిప్రోలు, చందోలు, బాపట్ల మీదుగా అరుణాచలానికి ఈ సర్వీసు వెళుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు కృషి

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- భద్రిరాజుపాలెంలో రూ.65 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్‌బీకే భవనాల ప్రారంభం



సచివాలయ భవన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

తోట్లవల్లూరు: విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందే విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ చెప్పారు. మండలంలోని భద్రిరాజుపాలెంలో రూ.65 లక్షలు వెచ్చించి నిర్మించిన గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ అన్నారు. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే గడచిన నాలుగున్నరేళ్లలో ప్రజలకు ఇచ్చిన, ఇవ్వని హామీలను కూడా సీఎం జగనన్న నెరవేర్చారన్నారు. విపత్తుల వలన పంట నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించి ఆదుకోవటంతోపాటు ఆర్‌బీకేల ద్వారా విస్తృత సేవలు అందించటం జరుగుతోందన్నారు.

టీడీపీ విషప్రచారం..

టీడీపీ సాగిస్తున్న విషప్రచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. స్కిల్ స్కాంలో రూ.370 కోట్లు కొట్టేసిన చంద్రబాబు జైలులో కాకుండా ఎక్కడ ఉంటారని ప్రశ్నించారు. చంద్రబాబు చేసిన స్కాంను కప్పి పుచ్చి సానుభూతి పొందేందుకు టీడీపీ నాయకులు ఆపసోపాలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ నేతల విమర్శలకు భయపడేది లేదని, ఆ దమ్ము, ధైర్యం సీఎం జగన్, ఆ భగవంతుడు తనకు ఇచ్చారని అనిల్‌కుమార్ తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంపై మాత్రమే తాను దృష్టి సారించానని, రాజకీయాలు చేయాల్సిన సమయంలో మాత్రమే చేస్తానని పేర్కొన్నారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ కొక్కిలిగడ్డ హేమలత, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, బ్యాంకు అధ్యక్షుడు చాగంటి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ఆళ్ల చంద్రిక, ఉప సర్పంచ్ చాగంటి తిరుమలరెడ్డి, పీఆర్ డీఈఈ శ్రీనివాసరావు, ఏఈఈ రాఘవరావు, మాజీ ఎంపీపీ పుచ్చకాయల గనోజమ్మ, ఆర్‌బీకే చైర్మన్ నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించాలి

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని, కమిటీ సభ్యులు

గుడివాడ టౌన్: ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారులను ప్రోత్సహించాలని, ఇందుకు షాపింగ్ కాంప్లెక్స్ ఆదాయ వనరు అని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేడియంలో సుమారు 150 షాపులు ఉన్నాయని, కొత్తగా 12 షాపులు నిర్మించడం జరిగిందన్నారు. ఈ స్టేడియం ద్వారా క్రీడలు ప్రోత్సహించడానికి ప్రభుత్వానికి భారం కాకూడదనే సంకల్పంతో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్టీ.రామారావు స్టేడియం నిర్మించారన్నారు. క్రీడల ప్రోత్సాహానికి నిధులు వేరే మార్గం నుంచి అందుబాటులో ఉండవు కనుక షాపులపై వచ్చే అద్దెలను క్రీడల ప్రోత్సాహానికి వినియోగిస్తున్నామన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి శివ సుబ్రహ్మణ్యేశ్వరరావు (చంటి), సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, కార్యవర్గ సభ్యులు బొగ్గారపు తిరుపతయ్య తదితరులు చేసిన కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, వైఎస్సార్ సీపీ నాయకులు పాలడుగు రామ్‌ప్రసాద్, సయ్యద్ గఫార్, రేమల్లి నీలాకాంత్, అలీబేగ్ తదితరులు పాల్గొన్నారు.

30 మందికి రూ.7.19 లక్షలు సాయం



బాధితురాలికి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: నియోజకవర్గ పరిధిలో 30 మందికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.7.19 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం బాధితులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడుతున్నవారిని గుర్తించి, ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు చేయించామన్నారు. స్పందించిన ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నుంచి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మున్నంగి సత్యనారాయణరెడ్డి, పార్టీ నేతలు గుజవర్తి రవి కాంతారెడ్డి, కొల్లూరి అన్నపూర్ణ, కె.రామాంజనేయులు, నవుడు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల బీమా అందజేత



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న బ్యాంక్ మేనేజర్ దుర్గారావు

మండవల్లి: మండలంలోని అయ్యవారి రుద్రవరంలో ప్రధానమంత్రి జీవన జ్యోతి పథకం లబ్ధిదారుడికి చెక్‌ను బుధవారం అందజేశారు. అయ్యవారి రుద్రవరం గ్రామానికి చెందిన పఠాన్ పాతి మున్నీసా పీఎం జీవనజ్యోతి పథకంలో చేరి మృతి చెందాడు. ఈ నేపథ్యంలో రూ.2 లక్షల విలువైన చెక్‌ను ఉప సర్పంచ్ ఇంటి నాగరాజు చేతుల మీదుగా ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ దుర్గారావు మాట్లాడుతూ రోజుకి రూ. 1.25 కడితే రూ.2 లక్షలు బీమా సొమ్ము అందిస్తామని తెలిపారు. మేనేజర్ దుర్గారావు, ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి ఎల్ఎస్ భాస్కరరావు, బ్యాంక్ మిత్ర సీహెచ్ వెంకట కల్యాణి, బి.కిరణ్, డేవిడ్ రాజు, నికిత, ప్రేమ కుమార్, కె.సురేష్, సుజాత, మమత పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు



చినముత్తేవిలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



రోగి ఆరోగ్య వివరాలు పరిశీలిస్తున్న గుడివాడ ఆర్డీఓ పద్మావతి, మున్సిపల్ కమిషనర్



వేమవరప్పాడులో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

చినముత్తేవి(మొవ్వ): ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలను అందించాలనే లక్ష్యంతో వైఎస్సార్ సీపీ చేపడుతున్న కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. నిడుమోలు పీహెచ్‌సీ పరిధిలోని చినముత్తేవి హెల్త్ సబ్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కొమ్ము సౌదామణి ప్రారంభించగా ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ శిబిరాన్ని పరిశీలించి, ప్రజల నుంచి వైద్యుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేరువ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. ఈ శిబిరం ద్వారా డాక్టర్ మోహిత, డాక్టర్ సీహెచ్ సోమరాజు, డాక్టర్ సురేంద్రనాథ్, డాక్టర్ సాయికిరణ్‌లు 425 మందికి రక్త పరీక్షలు, కళ్లె పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు ఈసీజీ పరీక్షలకు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్ పంచాయతీ కార్యదర్శి ఏడీవీఎల్ ప్రసాద్ పర్యవేక్షించగా సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు సహకరించారు.

1002 మందికి వైద్య సేవలు

గుడివాడ టౌన్: ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందనేది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఉద్దేశమని ఆర్డీఓ పి. పద్మావతి అన్నారు. బుధవారం స్థానిక నాగవరప్పాడు బీసీ హాస్టల్ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క విభాగానికి చెందిన వైద్య నిపుణులు ఉన్నారని, ఏ ఒక్కరూ అధైర్యపడకుండా తమ వ్యాధి లక్షణాలను వైద్యులకు వివరించి మంచి సూచనలు, సలహాలు పొందాలన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో పురుషులు 458, మహిళలు 544, మొత్తం 1002 మందికి సేవలు అందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, క్యాంప్ ఇన్‌చార్జ్ డాక్టర్ ఎస్.తేజస్వి, వైద్యులు డాక్టర్ జాన్ డేవిడ్, డాక్టర్ లావణ్య, డాక్టర్ నేహ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అసిలేటి అర్జునరావు, చింతల భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్య భరోసా ఏర్పడినట్లు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని వణుదుర్రు ప్రాథమికోన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రతి ఒక్కరికీ ఆరోగ్యభరోసా కల్పించేందుకు నిర్ణయించారన్నారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, తహసీల్దార్ కే శ్రీనివాస్, సర్పంచ్ చిన్నం సుగుణబాబు, ఎంపీటీసీ సభ్యుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మోట్రు ఏసుబాబు, శీలం రామకృష్ణ, కోమటి విష్ణువర్ధన్, లేళ్ళ ఆంజనేయులు, నున్న కనకరాజు, పైడిపాటి వెంకటరమణ, సోమా సత్యనారాయణ, ఈడే పూర్ణ, ముత్యాల రాంబాబు, దివి సతీష్, పేర్ని పృథ్వీ, దాకరపు చిన్నయ్య, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

కైకలూరు: ప్రజలందరూ పూర్తి ఆరోగ్యంగా ఉండటమే రాష్ట్రానికే మహాభాగ్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని వేమవరప్పాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డీఎన్నార్ బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలు గుర్తించి పరిష్కరిస్తారని తెలిపారు. ఎంపీపీ అడవి వెంకట కృష్ణమోహన్, జెడ్పీటీసీ కురేళ్ళ బేబీ, మండల పార్టీ అధ్యక్షుడు భత్రాజు శివాజీ, సర్పంచ్ నున్న రాంబాబు, ఉప సర్పంచ్ జాజుల రాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు బోడావుల శ్రీనివాసరరావు, కొండంగి ఎత్తిపోతల అధ్యక్షుడు నున్న కృష్ణా బాబు, బోడావుల జగన్, కురేళ్ళ శ్రీను, నున్న శ్రీను, ముల్లేటి శ్రీను, భూపతి రాజా, వర్ల బుచ్చాలు, తలారి కొండ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

30న రైల్వే గేట్ మూసివేత

కైకలూరు: రైలు పట్టాలు మరమ్మతుల నిమిత్తం కైకలూరు- గుడివాడ రోడ్డులోని భైరవపట్నం వద్ద మొయిన్ గేట్‌ను మూడు రోజుల పాటు మూసివేస్తున్నట్లు రైల్వేశాఖ సీనియర్ సెక్షన్ ఇంజినీర్ ఏఎస్ రామాంజనేయులు బుధవారం తెలిపారు. పామర్రు నుంచి దిగమర్రు (ఎన్‌హెచ్ 165) ఎల్‌సీ గేటు 79 సోమవారం ఉదయం 7 గంటల నుంచి బుధవారం సాయంత్రం 7 గంటల వరకు మూసివేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు.

ముగిసిన బాబా దశావతారాలు

కైకలూరు: శిరిడి సాయిబాబా జ్ఞాన మందిర సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిరిడి సాయిబాబా దశావతార 30వ దసరా మహోత్సవాలు బుధవారం ముగిశాయి. చివరి రోజు పుష్పశయన అవతారంలో బాబా దర్శన మిచ్చారు. మందిర నిర్వాహకుడు కొనిజేటి శ్రీనివాసరరావు ఆధ్వర్యంలో బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. నవంబర్ 1న బాబా ఊరేగింపు, 2న అన్నసమారాధన నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్ రాజాబాబు

చిలకలపూడి(మచిలీపట్నం): కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్‌లో ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల మొదటిదశ పరిశీలన కార్యక్రమాన్ని కలెక్టర్ పి. రాజాబాబు బుధవారం సాయంత్రం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల పరిశీలన కార్యక్రమం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరగాలని, పార్టీ ప్రతినిధులంతా తప్పక హాజరయ్యేలా చూడాలని అధికారులకు అధికారులకు సూచించారు. గుర్తింపుకార్డులు లేకుండా ఎవరినీ గోడౌన్లలోకి అనుమతించేది లేదని ఆయన స్పష్టం చేశారు. భద్రత సిబ్బంది పరిశీలన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆయన సిబ్బందికి ఈ సందర్భంగా సూచించారు. గోడౌన్‌లో ఈవీఎంలు, వీవీ ప్యాడ్ల మొదటిదశ పరిశీలన కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్‌తో పాటు డీపీఓ నాగేశ్వరనాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ సురేష్, డీటీ శ్యామ్‌నాథ్, పలువురు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ఎమ్మెల్యే డీఎన్నార్ పూజలు



దేవపూడిలో అర్చకుడి నుంచి ఆశీర్వచనం అందుకుంటున్న ఎమ్మెల్యే

ముదినేపల్లి రూరల్: మండలంలోని దేవపూడి విజయదుర్గాంబ ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అమ్మవారిని బుధవారం దర్శించుకున్నారు. దసరా ఉత్సవాలు ఈ ఆలయంలో మంగళవారంతో ముగిశాయి. ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఉల్లంకి నగేష్, నాయకులు ఉల్లంకి కోదండరామయ్య, దాసరి ఆంజనేయులు, లక్ష్మణరావు, వీరంకి విజయబాబు, కట్టా రాంబాబు, సొసైటీ అధ్యక్షుడు కట్టా మహేష్, ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

వైభవంగా గ్రామోత్సవం

మండవల్లి: మండవల్లిలో కొలువైన భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రులు ముగిసిన సందర్భంగా బుధవారం మల్లేశ్వరస్వామి, భ్రమరాంబ అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ చైర్మన్ కొల్లా కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ

ముదినేపల్లి రూరల్: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగనన్న పాలన కొనసాగిస్తున్నట్లు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని వాడవల్లి సహకార సంఘ నూతన భవన నిర్మాణానికి ఎంపీపీ బుధవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బొర్రా విజయలక్ష్మీ, వైఎస్సార్ సీపీ నేతలు మోట్రు ఏసుబాబు, శీలం రామకృష్ణ, కోమటి విష్ణువర్ధన్, అల్లా భక్షు, బొర్రా శ్రీహరిదాస్, సుదాబత్తుల వెంకటరమణ, బెనర్జి, వాడరేవు రామారావు, రాచూరి కుమార్, దివి సతీష్ పాల్గొన్నారు.

ఎంత ఎత్తు ఎదిగావమ్మా..!



రాపర్లలో తొమ్మిది అడుగుల ఎత్తు పెరిగిన తోటకూర చెట్టు

రాపర్ల(పామర్రు): సహజంగా తోటకూర మొక్క నాలుగు లేక ఐదు అడుగులు మాత్రమే పెరుగుతుంది. కానీ మండల పరిధిలోని రాపర్ల గ్రామంలో ఓ ఇంటి పెరటిలో ఏకంగా 9 అడుగుల ఎత్తు వరకు పెరిగి అందరినీ అబ్బుర పరుస్తోంది. గ్రామానికి చెందిన కాకర్ల వేణుగోపాలకృష్ణ ఇంటి పెరిటి తోటలో తోటకూర విత్తనాలు చల్లారు. వీటిలో ఒక మొక్క ఏకంగా 9 అడుగుల ఎత్తు వరకు పెరిగింది. దీంతో అందరూ ఆశ్చర్య పోతున్నారు. రెండు నెలల కాల వ్యవధిలో మొక్క ఇంత ఎత్తు పెరగటంతో విస్తుపోతున్నారు. మొక్క పెరుగుదలకు ఏ విధమైన ఎరువులు వేయలేదని రైతు తెలిపారు.

పోలీసు విధులపై విద్యార్థులకు అవగాహన



పెదపారుపూడి: స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ పల్లా నాగకల్యాణి విద్యార్థులకు పోలీసుల పని తీరును వివరించారు. అనంతరం పోలీసులు రైఫిల్‌ను ఏ సమయంలో ఉపయోగించాలో, దానిని ఎలా వాడాలో వివరించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ సమాజంలో ఎమర్జెన్సీ సమయంలో ప్రతి పౌరుడు ఒక సైనికుడిలా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

కైకలూరు: మండలంలోని ఆటపాకలో దేవి శరన్నవరాత్రులు 19వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) బుధవారం పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే డీఎన్నార్ అన్నారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని వడ్డన చేశారు. ఉప సర్పంచ్ బావిశెట్టి పాము, రామిశెట్టి బుజ్జి, సింగశెట్టి రాము, కన్నా సాంబశివరావు, చౌప్పాల రాము, కన్నా మునలయ్య, ముక్కెళ్ళ పెద్దిరాజులు, పోతన మల్లికార్జునరావు, బందా నారాయణ, కన్నా బాబు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు అన్నసమారాధన

మండవల్లి: మండవల్లిలో కొలువై ఉన్న భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి 7 గంటల నుంచి అఖండ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహణాధికారి శింగనపల్లి శ్రీనివాసరావు బుధవారం పేర్కొన్నారు. అన్నసమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ప్రారంభిస్తారు. ఆలయ చైర్మన్ కొల్లా కృష్ణ, కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

మండవల్లి: దేవీ శరన్నవరాత్రులు పురస్కరించుకుని మండవల్లి సెంటర్‌లోని సాయిబాబా మందిరంలో బుధవారం అన్నసమారాధన బుధవారం రాత్రి నిర్వహించారు. సమీప గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఈ అన్నసమారాధనలో పాల్గొన్నారు.

కానుకొల్లులో మెగా వైద్య శిబిరం

మండవల్లి: స్నేహ స్వచ్ఛంద సేవ సంస్థ ఆశ్రయం హాండ్ ఆఫ్ హోప్ (హైద్రాబాద్) సంయుక్త ఆధ్వర్యంలో కానుకొల్లు కాలనీలో మెగా వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సంస్థ డైరెక్టర్ కె.నిరీక్షణరావు, సాధన సంస్థ డైరెక్టర్ పి.యేసుపాదం, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ ఆర్గనైజర్ జయరాజు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.